నవ్యసాహితీ సమితి సంస్థను ఎవరు స్థాపించారు?

జూలై 7 తరువాయి

77. తెలంగాణ చారిత్రక నేపథ్యంలో వచ్చిన తొలి త్రీడీ చిత్రం?
1. రుద్రమదేవి 2. రాజన్న
3. పోరు తెలంగాణ 4. బందూక్
జవాబు – రుద్రమ దేవి
వివరణ – రుద్రమదేవి అనేది దక్కన్‌లోని కాకతీయ రాజవంశానికి చెందిన ప్రముఖ పాలకుల్లో ఒకరైన రుద్రమదేవి జీవితం ఆధారంగా 2015 భారతీయ తెలుగు–భాషా త్రీడీ బయోగ్రఫికల్ యాక్షన్ చిత్రం. ఈమె దేశ చరిత్రలో కొన్ని ప్రసిద్ధ పాలక రాణుల్లో ఒకరు.

78. ప్రపంచబ్యాంక్ అప్పు ఇవ్వడానికి ముందు ఏపీ ఎజెండా ఫర్ ఎకనామిక్ రిఫామ్స్ అనే నివేదిక ద్వారా అనేక కర్తవ్యాలను ఏపీ ప్రభుత్వానికి తెలిపింది. దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేయవలసినవి?
1. సబ్సిడీలను తగ్గించాలి
2. సంక్షేమ పథకాల్లో కోత విధించాలి
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి
వివరణ – భారతప్రభుత్వం ప్రవేశపెట్టిన సంస్కరణల్లో భాగంగా 1995లో నాటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో కూడా ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్పు కోసం ప్రపంచ బ్యాంక్‌ను ఆశ్రయించారు. దానికి ప్రపంచబ్యాంకు అప్పు ఇవ్వడానికి ముందు ఏపీ ఎజెండా ఫర్ ఎకనామిక్ రీఫామ్స్ అనే నివేదిక ద్వారా అనేక కర్తవ్యాలను ఏపీ ప్రభుత్వానికి తెలిపింది.
దీని ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేయవలసినవి
1. సబ్సిడీలను తగ్గించాలి
2. సంక్షేమ పథకాల్లో కోత విధించాలి
3. ప్రైవేటు పెట్టుబడులను ఆహ్వానించాలి

79. చంద్రబాబునాయుడు ఆర్థిక సంస్కరణ కోసం ఏర్పాటు చేసిన కమిటీలను పరిశీలించి జతపరచండి.
ఎ. హితేన్ భయ్యా కమిటీ 1. విద్యుత్ సంస్కరణలు
బి. గంగోపాధ్యాయ కమిటీ 2. రాష్ట్ర పరిపాలన, జీతాలు
సి. కోనేరు రామకృష్ణారావు కమిటీ 3. ఉన్నత విద్య
డి. సుబ్రహ్మణ్య కమిటీ 4. ప్రభుత్వ రంగ పరిశ్రమలు
1. ఎ–1, బి–2, సి–3, డి–4
2. ఎ–2, బి–1, సి–3, డి–4
3. ఎ–1, బి–2, సి–4, డి–3
4. ఎ–3, బి–4, సి–1, డి–2
జవాబు – 1
వివరణ – చంద్రబాబునాయుడు ఆర్థిక సంస్కరణ కోసం కింది కమిటీలను ఏర్పాటు చేశాడు
హితేన్ భయ్యా కమిటీ – విద్యుత్ సంస్కరణలు
గంగోపాధ్యాయ కమిటీ – రాష్ట్ర పరిపాలన, జీతాలు
కోనేరు రామకృష్ణారావు కమిటీ – ఉన్నత విద్య
సుబ్రహ్మణ్య కమిటీ – ప్రభుత్వ రంగ పరిశ్రమలు

80. కింది వాటిలో సరైన/సరికాని వాటిని గుర్తించండి.
వాదన – ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ నేపథ్యంలో భారత వ్యవసాయ రంగంలో తీవ్రమైన మార్పులు రావడంతో తీవ్రమైన సంక్షోభంలో వ్యవసాయం కొట్టుమిట్టాడింది
కారణం – సాగు చేసే రైతుల సంఖ్య దినదినంగా గణనీయంగా తగ్గింది. వ్యవసాయ కూలీల సంఖ్య విపరీతంగా పెరిగింది
ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం
(ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం
జవాబు – ఎ
వివరణ – ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ నేపథ్యంలో భారత వ్యవసాయరంగంలో గణనీయమైన మార్పులు రావడంతో తీవ్రమైన సంక్షోభంలో వ్యవసాయం కొట్టుమిట్టాడింది. దీంతో సాగుచేసే రైతుల సంఖ్య దినదినంగా గణనీయంగా తగ్గింది.

81. కింది వాటిలో సరైన/సరికాని వాటిని గుర్తించండి.
వాదన : చంద్రబాబునాయుడి ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలపై జయంతీ ఘోష్ కమిటీ ఏర్పాటు చేసింది
కారణం : తెలంగాణలో వ్యవసాయ రైతుల ఆత్మహత్యలు పెరిగాయి
ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం
(ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం
సి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
డి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
జవాబు – ఎ
వివరణ : తెలంగాణలో వ్యవసాయ రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. దీంతో చంద్రబాబు నాయుడి ప్రభుత్వం రైతుల ఆత్మహత్యలపై జయంతీ ఘోష్ కమిటీ ఏర్పాటు చేసింది. కానీ ఈ కమిటీ సూచనలు ప్రభుత్వం పట్టించుకోలేదు.

డీఎస్సీ, గ్రూప్స్ ప్రత్యేకం
ఉద్యమ చరిత్ర

82. కింది వాటిలో సరైన/సరికాని వాటిని గుర్తించండి.
వాదన : పెరిగిన కరెంటు చార్జీలకు వ్యతిరేకంగా రైతులు, వామపక్ష పార్టీలు 2000, ఆగస్టు 28న చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టాయి
కారణం : చంద్రబాబునాయుడి ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచింది
ఎ) (ఎ), (ఆర్) రెండూ సత్యం (ఎ) కి (ఆర్) సరైన వివరణ
బి) (ఎ), (ఆర్) రెండూ సత్యం, కానీ (ఎ) కి (ఆర్) సరైన వివరణ కాదు
సి) (ఎ) సత్యం, కానీ (ఆర్) అసత్యం
డి) (ఎ) అసత్యం, కానీ (ఆర్) సత్యం
జవాబు – ఎ
వివరణ : చంద్రబాబునాయుడి ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచింది. పెరిగిన కరెంటు చార్జీలకు వ్యతిరేకంగా రైతులు, వామపక్షాలు పార్టీలు 2000, ఆగస్టు 28న చలో అసెంబ్లీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలోనే బషీర్ బాగ్ దగ్గర పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ముగ్గురు రైతులు మరణించారు.

83. కింది వాక్యాలను పరిశీలించండి.
1. వక్తల సూచనల మేరకు తెలంగాణ ఉద్యమం నిర్వహణ కోసం తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ ఏర్పాటు చేయబడింది.
2. టీడీఎఫ్ కన్వీనర్ సత్యనారాయణ ఎన్నికయ్యారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : సి
వివరణ : వక్తల సూచన మేరకు తెలంగాణ ఉద్యమం నిర్వహణ కోసం తెలంగాణ డెమోక్రటిక్ ఫ్రంట్ ఏర్పాటు చేశారు. టీడీఎఫ్ కన్వీనర్ సత్యనారాయణ ఎన్నికయ్యారు. టీడీఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసింది. నాటి నుంచి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం క్రమంగా పుంజుకోవడం ప్రారంభమైంది. టీడీఎఫ్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర డిమాండ్ గురించి ప్రజా సంఘాల నాయకుల్లో ఆశలు కలిగించింది.

84. కింది వాక్యాలను పరిశీలించండి.
1. 1985లో వరంగల్‌లో భూపతి కృష్ణమూర్తి తెలంగాణ పార్టీని స్థాపించారు
2. తెలంగాణ గాంధీ భూపతి కృష్ణమూర్తి
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1 సరైనది
బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి
డి) పైవేవీ సరైనవి కావు
జవాబు : బి
వివరణ : తెలంగాణ పార్టీ –1984లో వరంగల్‌లో దేవానంద స్వామి, అతని స్నేహితులు తెలంగాణ పార్టీని స్థాపించారు. తెలంగాణ గాంధీగా పిలిచే భూపతి కృష్ణమూర్తి, గొప్ప కవి అయిన కాళోజీ నారాయణరావులు ఈ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

85. కింది వాక్యాలను పరిశీలించండి.
1. ఖైరతాబాద్‌లోని టీ ప్రభాకర్ రావు ఇంటినే తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఆఫీసుగా ఉపయోగించాడు
2. ఓయూ ఫోరం ఫర్ తెలంగాణ (1989) ఏర్పాటు చేశారు
3. తెలంగాణ సంఘర్షణ సమితి (1989) ఏర్పాటు చేశారు
4. తెలంగాణ పోరాట సమితి (1989) ఏర్పాటు చేశారు
పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?
ఎ) 1, 2 సరైనది బి) 2, 4 సరైనది
సి) 3 సరైనది డి) పైవన్నీ సరైనవే
జవాబు : డి
వివరణ : ఖైరతాబాద్‌లోని టీ ప్రభాకర్ రావు ఇంటిని తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఆఫీసుగా ఉపయోగించారు. ఇందులో భాగంగా 1989, ఆగస్టు 13న మా తెలంగాణ పత్రికను టీ ప్రభాకర్‌రావు ప్రారంభించారు. ఈ పత్రిక ఎడిటర్‌గా టీ ప్రభాకర్‌రావు ఉన్నారు. తెలంగాణ ప్రాంతీయ మండలి రద్దువల్ల తెలంగాణ ప్రాంతానికి ప్రభుత్వం ఏ రంగానికి ఎంత కేటాయిస్తుందో తెలుసుకునే అవకాశం తెలంగాణ వారికి లేకుండాపోయింది. కానీ తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ ఏర్పాటు వల్ల వీలైనంత వరకు తెలంగాణ ప్రాంతానికి జరిగిన వివక్షపూరితమైన కేటాయింపులను మా తెలంగాణ పత్రిక ద్వారా తెలంగాణ ఇన్ఫర్మేషన్ ట్రస్ట్ వివరించింది.
ఓయూ ఫోరం తెలంగాణ (1989)
తెలంగాణ సంఘర్షణ సమితి (1989)
తెలంగాణ పోరాట సమితి (1989)

86. తొలిదశ ఉద్యమ సమయంలో సంస్థలు – రాజకీయ పార్టీలు, సంస్థ – స్థాపకుడు కింది వాటిని సరిపోల్చండి.
ఎ. హైదరాబాద్ హితరక్షణ సమితి – 1952 1. జీ రామాచారి
బి. విద్యార్థుల కార్యాచరణ కమిటీ – 1952 జూలై 28 2. బుచ్చయ్య
సి. నవ్యసాహితీ సమితి – 1952 3. కురుగంటి సీతారామయ్య
డి. మిత్రమండలి – 1957 4. ఉదయరాజు శేషగిరిరావు, రాఘవరావు
1. ఎ–1, బి–2, సి–3, డి–4
2. ఎ–4, బి–3, సి–1, డి–2
3. ఎ–1, బి–4, సి–3, డి–2
4. ఎ–3, బి–2, సి–1, డి–4
జవాబు – 1

87. తొలిదశ ఉద్యమ సమయంలో సంస్థలు – రాజకీయ పార్టీలు, సంస్థ – స్థాపకుడు కింది వాటిని సరిపోల్చండి.
ఎ. సాహితీ వికాస మండలి 1960 1. వేముగంటి నరసింహాచార్యులు
బి. మెదక్ జిల్లా రచయితల సంఘం 2. ముడుంబై రంగకృష్ణమాచార్యులు
సి. ప్రీవర్స్ ఫ్రంట్ – 1966 3. కుందుర్తి ఆంజనేయులు
డి. సృజన – 1966 4. పెండ్యాల వరవరరావు
1. ఎ–1, బి–2, సి–3, డి–4
2. ఎ–3, బి–2, సి–1, డి–4
3. ఎ–1, బి–4, సి–3, డి–2
4. ఎ–4, బి–3, సి–1, డి–2
జవాబు – 1

దొమ్మటి తిరుపతి
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో...

హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్ (ఎన్ఐఆర్‌డీపీఆర్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 5
- **పోస్టులు:** డిప్యూటీ ప్రాజెక్ట్ టీమ్ లీడర్, సీనియర్ కన్సల్టెంట్, ప్రాజెక్ట్ అసోసియేట్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 31
- **వెబ్‌సైట్:** http://career.nirdpr.in

ఎన్‌సీఈఆర్‌టీలో...

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.
- **మొత్తం ఖాళీలు:** 90
- **పోస్టులు:** అసిస్టెంట్ ఎడిటర్, ప్రూఫ్ రీడర్, డీటీపీ ఆపరేటర్
- అర్హతలు, ఎంపిక, చివరితేదీ తదితరాలు వెబ్‌సైట్ చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **వెబ్‌సైట్:** www.ncert.nic.in

ఓయూలో పీహెచ్‌డీ ప్రవేశాలు..

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ ఫ్యాకల్టీల్లో కేటగిరీ-1 కింద పీహెచ్‌డీ ప్రవేశాల కోసం నోటిఫికేషన్ విడుదలైంది.
- **ప్రోగ్రామ్:** పీహెచ్‌డీ
- **ఫ్యాకల్టీలు:** సైన్స్, సోషల్ సైన్సెస్, కామర్స్, ఇంజినీరింగ్, ఆర్ట్స్, లా
- **అర్హతలు:** సంబంధిత సబ్జెక్టులో పీజీ ఉత్తీర్ణతతో పాటు యూజీసీ/సీఎస్ఐఆర్ లేదా డీఎస్‌టీ ఇన్‌స్పైర్ నుంచి జేఆర్ఎఫ్ అర్హత సాధించినవారు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 22, లా ప్రోగ్రామ్‌కు జూలై 20
- **వెబ్‌సైట్:** https://www.osmania.ac.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- సివిల్స్ ప్రిలిమ్స్ ప్రశ్నపత్రం విశ్లేషణ– జనరల్ స్టడీస్, డీఎస్సీ ఎస్‌జీటీ ఇంగ్లిష్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

జాతీయ టీకా దినోత్సవాన్ని ఎప్పుడు నిర్వహిస్తారు?

1. పాలస్తీనా అథారిటీకి నూతన ప్రధానిగా ఎవరు నియమితులయ్యారు?
1) షఫీ మహ్మద్ 2) హఫీజ్ ఖాన్
3) మహ్మద్ ముస్తఫా
4) షమీ రఫీద్

2. 'సాగర్ పరిక్రమ' అనే పుస్తకాన్ని ఎవరు విడుదల చేశారు?
1) సర్బానంద సోనోవాల్
2) పీయూష్ గోయల్
3) అమిత్ షా
4) పరుషోత్తం రూపాల

3. భారత్ డాక్యుమెంటరీ ఫిల్మ్ అవార్డును ఏ డాక్యుమెంటరీ అందుకుంది?
1) Well done 2) Unity
3) More 4) Aware

4. ఈ–వెహికల్ విధానానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది, నూతన విధానంలో భాగంగా కనీస పెట్టుబడి సుమారు ఎన్ని కోట్లు ఉండాలి?
1) రూ. 3,168 కోట్లు
2) రూ. 5,320 కోట్లు
3) రూ. 4,855 కోట్లు
4) రూ. 4,150 కోట్లు

5. ఇటీవల మరణించిన లక్ష్మీనారాయణ రాందాస్ ఏ రక్షణ దళ మాజీ అధిపతి?
1) ఇండియన్ ఎయిర్ ఫోర్స్
2) ఇండియన్ ఆర్మీ
3) ఇండియన్ నేవీ
4) సీఆర్‌పీఎఫ్

6. ఇటీవల విడుదల చేసిన గ్లోబల్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో భారతదేశ ర్యాంకు ఎంత?
1) 75 2) 78
3) 125 4) 134

7. భారత్‌లో ఫిన్‌టెక్ పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేయడం కోసం ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఎన్ని మిలియన్ డాలర్ల రుణ ఒప్పందంపై సంతకం చేసింది?
1) 23 మిలియన్ డాలర్లు
2) 24 మిలియన్ డాలర్లు
3) 25 మిలియన్ డాలర్లు
4) 30 మిలియన్ డాలర్లు

8. మహిళలను స్వావలంబన చేసే లక్ష్యంతో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఎవరితో ఒప్పందం కుదుర్చుకుంది?
1) J–Paul
2) NITI Aayog
3) World Bank
4) Asian Development Bank

9. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) అనురాధ 2) రాహుల్ సింగ్
3) ప్రియాంక దేశాయ్
4) వినోద్ చంద్ర

10. నార్తర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్ నూతన చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) అజయ్ కాలా
2) రమేశ్ చంద్ర శర్మ
3) బి.సాయిరాం 4) వీకే సిన్హా

11. ఎనిమిదేళ్ల తర్వాత రంజీ ట్రోఫీని గెలుచుకున్న జట్టు?
1) బెంగళూరు 2) కోల్‌కతా
3) చెన్నై 4) ముంబయి

12. ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?
1) మార్చి 14 2) మార్చి 15
3) మార్చి 12 4) మార్చి 13

సమాధానాలు			
1. 3	2. 4	3. 2	4. 4
5. 3	6. 4	7. 1	8. 1
9. 2	10. 3	11. 4	12. 2

1. కొటక్ మహీంద్రా గ్రూప్ నూతన ప్రెసిడెంట్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) వివేక్ మాధవ్
2) జైదీప్ హన్సరాజ్
3) అవినాశ్ కుమార్
4) కల్యాణ్ సుందర్

2. లోక్‌సభ ఎన్నికలు– 2024 భారత ఎన్నికల సంఘం మొత్తం ఎన్ని దశల్లో నిర్వహించింది?
1) 7 2) 8 3) 5 4) 6

3. చమేలీ దేవి జైన్ అవార్డు 2024ను అత్యుత్తమ మహిళా మీడియా పర్సన్ ఆఫ్ ది ఇయర్‌గా ఎవరికి ప్రదానం చేశారు.
1) విష్ణు ప్రియాంక 2) భాను శ్రీ
3) రితికా చోప్రా 4) వైదేహి

4. కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ఎలక్టోరల్ బాండ్ల వివరాల ప్రకారం ఏ రాజకీయ పార్టీ విలువైన ఎలక్టోరల్ బాండ్లను కలిగి ఉంది?

1) బిజూ జనతాదళ్
2) అన్నా డీఎంకే
3) బీజేపీ
4) తృణమూల్ కాంగ్రెస్

5. భారత్‌లో మొదటి ద్రవీకృత సహజ వాయువు (ఎల్ఎన్‌జీ) ఆధారిత బస్సును ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది?
1) కేరళ 2) మహారాష్ట్ర
3) ఉత్తరప్రదేశ్ 4) తమిళనాడు

6. ఢిల్లీ కంటోన్మెంట్‌లోని 'నౌసేనా భవన్'ను ఏ కేంద్ర మంత్రి ప్రారంభించారు?
1) పీయూష్ గోయల్
2) రాజ్‌నాథ్‌సింగ్
3) నితిన్ గడ్కరీ
4) హర్‌దీప్ సింగ్ పురి

7. మిల్లెట్ ఉత్పత్తిని పెంచే ప్రయత్నంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం మినుములు, ముతక ధాన్యాల విత్తనాలను రైతులకు ఉచితంగా పంపిణీ చేస్తుంది?
1) ఉత్తరప్రదేశ్ 2) మధ్యప్రదేశ్
3) మహారాష్ట్ర 4) రాజస్థాన్

8. షార్క్ శరీర భాగాలు అక్రమ వ్యాపారంలో ఏ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచింది?
1) తమిళనాడు 2) కేరళ
3) కర్ణాటక 4) ఏపీ

9. భారతీయ రిజర్వ్ బ్యాంకు ఏ బ్యాంకుపై రూ.1.40 కోట్ల పెనాల్టీ విధించింది?
1) State Bank of India
2) Bank of India
3) Union Bank of India
4) Canara Bank

10. ఇటీవల పీవీ నరసింహారావు స్మారక పురస్కారాన్ని ఎవరు అందుకున్నారు?
1) ముఖేశ్ అంబానీ
2) మహేంద్ర ఆనంద్
3) రతన్ టాటా
4) మోహన్ భగత్

11. జాతీయ టీకా దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?
1) మార్చి 17 2) మార్చి 16
3) మార్చి 18 4) మార్చి 20

సమాధానాలు			
1. 2	2. 1	3. 3	4. 3
5. 2	6. 2	7. 4	8. 1
9. 2	10. 3	11. 2	

1. భారత ఎన్నికల సంఘం ఎవరిని వికలాంగుల విభాగంలో జాతీయ చిహ్నంగా ప్రకటించింది?
1) లావణ్య భూషణ్
2) భూమికా శర్మ
3) శీతల్ దేవి 4) సౌజన్య శ్రీ

2. పీచు మిఠాయిపై నిషేధం విధించిన మూడో రాష్ట్రం ఏది?
1) అరుణాచల్ ప్రదేశ్
2) జార్ఖండ్
3) ఉత్తరాఖండ్
4) హిమాచల్ ప్రదేశ్

3. భారత పేటెంట్ కార్యాలయం 2023–24 ఆర్థిక సంవత్సరంలో ఎన్ని పేటెంట్ దరఖాస్తులను అందుకుంది?
1) 71,230 2) 85,100
3) 90,300 4) 66,350

4. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ అండర్ టేకింగ్ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
1) ప్రవీణ్ కుమార్ 2) వీసీ సజ్జనార్
3) రఘునాథ్ రావు 4) విజయ్ సాహు

5. తెన్మలకుల్లన్ అనే మరుగుజ్జు ఆవును దేశీయ జాతిగా నమోదు చేయాలని యోచిస్తున్న రాష్ట్రం?
1) ఒడిశా 2) ఏపీ
3) తమిళనాడు 4) కేరళ

పోటీపరీక్షల ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్

6. గడ్డ బ్రాహ్మణులకు 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఏ కేంద్ర పాలిత ప్రాంతం నిర్ణయం తీసుకుంది?
1) జమ్మూ కశ్మీర్ 2) పుదుచ్చేరి
3) చండీగఢ్ 4) లఢఖ్

7. ప్రసార భారతి నూతన చైర్మన్‌గా ఎవరు బాధ్యతలు స్వీకరించారు?
1) విశ్వేష్ కుమార్
2) ఆనంద్ కుమారన్
3) నవనీత్ కుమార్ సెహల్
4) పవన్ సింగ్

సమాధానాలు			
1. 3	2. 4	3. 3	4. 2
5. 4	6. 1	7. 4	

1. కేంద్ర మంత్రి అర్జున్ ముండా ఏ రాష్ట్రంలో 'సెంటర్ ఫర్ ప్రిజర్వేషన్ అండ్ ప్రమోషన్ ఆఫ్ ట్రైబల్ కల్చర్ అండ్ హెరిటేజ్'కి శంకుస్థాపన చేశారు?
1) బీహార్ 2) జార్ఖండ్
3) అసోం 4) త్రిపుర

2. రష్యా దేశాన్ని సుదీర్ఘ కాలం పాలించిన నేత ఎవరు?
1) వ్లాదిమిర్ పుతిన్ 2) కార్డోన్
3) అమెడ్లర్ మోత్
4) నికోలయ్ ఖరిటోనోవ్

3. స్టార్టప్ మహాకుంభ్ 2024 ఎక్కడ నిర్వహించారు?
1) జైపూర్ 2) చెన్నై
3) బెంగళూరు 4) న్యూఢిల్లీ

4. తొలిసారిగా ఏ కేంద్ర పాలిత ప్రాంతంలో ఫార్ములా–4 కార్ల రేసింగ్ పోటీలు నిర్వహించారు?
1) జమ్మూ కశ్మీర్ 2) లఢఖ్
3) పాండిచ్చేరి 4) చండీఘర్

5. భారతదేశపు మొదటి ఇండోర్ అథ్లెటిక్స్ స్టేడియం, ఇండోర్ ఆక్వాటిక్ సెంటర్‌ను ఎక్కడ ప్రారంభించారు?
1) బీహార్ 2) ఒడిశా
3) మధ్యప్రదేశ్ 4) అసోం

6. ఏ మహిళల ఐపీఎల్ జట్టు రెండో సీజన్ ప్రీమియర్ లీగ్ టైటిల్‌ను గెలుచుకుంది?
1) ఢిల్లీ క్యాపిటల్స్
2) రాయల్ చాలెంజర్స్ బెంగళూరు
3) చెన్నై సూపర్ కింగ్స్
4) ముంబయి ఇండియన్స్

7. పురుషుల 10 వేల మీటర్ల రేసులో నూతన జాతీయ రికార్డును నెలకొల్పిన భారతీయ అథ్లెట్ ఎవరు?
1) మోహన్ భగత్ 2) గుల్వీర్ సింగ్
3) అరవింద్ తోపియా
4) అభినవ్ చంద్ర

8. ఆర్డినెన్స్ ఫ్యాక్టరీల దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?
1) మార్చి 20 2) మార్చి 19
3) మార్చి 18 4) మార్చి 17

9. స్విట్జర్లాండ్ ఆధారిత IQ Air విడుదల చేసిన వరల్డ్ ఎయిర్ క్వాలిటీ నివేదిక 2023 ప్రపంచంలో అత్యంత కలుషితమైన రాజధాని ఏది?
1) ఢిల్లీ 2) న్యూయార్క్
3) పారిస్ 4) బీజింగ్

10. నాగాలాండ్‌లో ప్రారంభమైన నార్త్ ఈస్ట్ గేమ్స్–2024 ఎన్నో ఎడిషన్?
1) రెండో 2) మూడో
3) నాలుగో 4) ఐదో

11. రష్యాలో భారత కొత్త రాయబారిగా ఎవరు నియమితులయ్యారు?
1) వినయ్ కుమార్ 2) పవన్ కపూర్
3) స్మితా పంత్ 4) దిన్‌కర్ అస్తానా

12. ప్రపంచ పిచ్చుకల దినోత్సవం మార్చి 20న నిర్వహిస్తారు. ఈ ప్రత్యేక దినం ప్రకటించింది?
1) కెనరా బ్యాంక్
2) సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
3) బ్యాంక్ ఆఫ్ బరోడా
4) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సమాధానాలు			
1. 2	2. 1	3. 4	4. 1
5. 2	6. 2	7. 2	8. 3
9. 2	10. 2	11. 1	12. 3

1. 2024 అబెల్ బహుమతి గ్రహీత ఎవరు?
1. వెరూట్ మెక్స్ 2. రాట్
3. మిచెల్ టలగ్రాండ్ 4. స్టీఫెన్ మార్క్
2. బ్రాండ్ ఫైనాన్స్ ఇన్సూరెన్స్ 2024 నివేదిక ప్రకారం ప్రపంచంలోనే బలమైన బీమా బ్రాండ్ ఏది?
1. AIA Aksalife Insurance
2. Life Insurance Corporation of India
3. ICICI Insurance
4. SBI Life Insurance
3. హురున్ లిస్ట్ 2024 గ్లోబల్ రిచ్ లిస్ట్ ప్రకారం ఏ భారతీయ నగరం వేగంగా ఆసియా బిలియనీర్ హబ్‌గా అవతరించింది?
1. బెంగళూరు 2. జైపూర్
3. ముంబయి 4. చెన్నై
4. జెనీవాలో జరిగిన ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ 148వ సమావేశానికి భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహించింది ఎవరు?
1. ఓం బిర్లా
2. రాజ్‌నాథ్ సింగ్
3. ఎస్. జైశంకర్
4. హరివంశ్ నారాయణ్ సింగ్

సమాధానాలు			
1. 3	2. 2	3. 3	4. 4

సత్యనారాయణ
టాపర్స్ ఇన్‌స్టిట్యూట్,
దిల్‌సుఖ్‌నగర్,
హైదరాబాద్
9652578639